


శమైతాంగి

అప్పుడే వచ్చాడు చలపతి. వస్తూనే ఉస్సురంటూ బల్లమీద చతికిలబడి 'అమ్మయ్య' అని దీర్ఘంగా నిశ్వసించాడు.

అతను ఓ బట్టల కొట్లో గుమాస్తాగా పనిచేస్తున్నాడు. ఆ కొట్టుకి, ఇంటికి మధ్య దూరం నాలుగైదు ఫర్లాంగు లుంటుంది. రోజూ ఇంత దూరం వెళ్ళిరావడం అతనికి బాధగానే ఉంటుంది. కాని, తప్పదు—ఏం చేస్తాడు? ఆ కొట్లో గుమాస్తాగా చేరినప్పటి నుంచీ అనుకుంటూనే ఉంటాడు ఓ సైకిల్ కొనాలని. కాని, ఆ కోరిక మాత్రం తీరడం లేదు. అది తీరేదికాదని అతనికీ తెలుసు. వచ్చే జీతం కుటుంబ పోషణకే చాలదు. అది గాక మధ్య మధ్య వచ్చే జబ్బులు, చుట్టాలు...ఈ ఖర్చులకే తట్టుకోలేని మనిషి తను. ఇక సైకిలుకి పెట్టుబడి ఎలా వస్తుంది? ఓ వేళ అప్పు చేస్తే అది తీరే మార్గం కూడా లేదు తనకు. అందుకే తన జీవితంలో మంచి రోజులు రాకపోతాయా, తన ఆశలు తీరక పోతాయా అనే ఆశతో బ్రతుకు భారాన్ని ఈడ్చుకొస్తున్నాడు. తొమ్మిది గంటలకు ఆదరాబాదరా తిని కొట్టుకి పరుగెడతాడు. అంతదూరం నడిచేవరికి తిన్న అన్నం కాస్తా అరిగి పోతుంది. ఎప్పుడు ఇంటికెళ్ళి ఆ నాలుగు మెతుకులూ తింటానా అని సాయంత్రం కోసం ఆవురావురంటూ ఎదురు చూస్తాడు. ఇంటికి వస్తుంటే రోడ్డు ప్రక్క ఉన్న మిఠాయి దుకాణాలు, కాఫీ హోటళ్ళు నోరు ఊరిస్తాయి. జిహ్వ చాపల్యానికి లొంగిపోకుండా ఇంటి మొహం పడతాడు.

తండ్రిని చూడగానే సీత—"నాన్నా! మీకు ఉత్తరం వచ్చింది ఎక్కడినుంచో" అంది. చదవాలనే ఉత్సాహం ఉన్నా, ఇంటి పరిస్థితి అర్థం చేసుకున్న సీత ఎనిమిదవ తరగతితోనే చదువాపేసినా భవిష్యత్తులో ఎప్పుడన్నా అవసరం రాక పోతుందా అనే ముందాలోచనతో బట్టల కత్తిరింపూ, కుట్లూ నేర్చుకుంటూ పెళ్ళికి ఎదురుచూస్తున్న అమ్మాయి.

నా జీవితంలో ఈ కూతురి పెళ్ళి చేయగలనా అని అప్పుడప్పుడూ ఆలోచిస్తూ వ్యాకుల పడుతుంటాడు చలపతి. ఇప్పుడూ అలాగే అనుకుంటూ, "ఎక్కడ నుంచమ్మా, నువ్వు చదవలేదా?" అడిగాడు ఆత్రంగా. అతనికి ఎప్పుడూ, ఎక్కడ నుంచీ ఉత్తరాలు రావు. అతనికి ఉత్తరాలు రాసే చుట్టాలు కూడా లేరు. ఉన్న చుట్టాలు అకస్మాత్తుగా వచ్చి నాలుగు రోజులు తిష్ఠ వేసి, అతన్ని అప్పుల్లో నిలబెట్టి అంత అకస్మాత్తుగానూ వెళ్ళిపోతారు. అంతేగాని, యోగ క్షేమాలు విచారిస్తూ, ఆప్యాయతను కురిపిస్తూ ఎవరూ ఉత్తరాలు వ్రాయరు.

చలపతికి తండ్రింకా బ్రతికే ఉన్నాడు కాని, వాళ్ళిద్దరి మధ్యా తండ్రి కొడుకుల బంధం అంతంతమాత్రంగానే ఉంటుంది. ఆయన ఎక్కడ, ఎలా ఉన్నాడో చలపతికి తెలియదు. చలపతి ఎక్కడ ఉన్నాడో, ఏం చేస్తున్నాడో ఆ తండ్రి పట్టించుకోవడం మాని చాలాసంవత్సరాలే అయ్యింది.

మా నాన్న ఉన్నాడు అనే తృప్తి మాత్రమే ఉంది చలపతిలో.

'ఎవరు రాశారో'— కూతు రిచ్చిన ఉత్తరాన్ని అందుకుంటూ అనుకున్నాడు చలపతి.

"ముందు భోజనం చేయండి. తర్వాత చదువుకుందురు గాని" అంది వరలక్ష్మి.

"గొలుసురాత నాన్నా, చదవాలన్నా నాకు సరిగా అర్థమే కాలేదు" అందిసీత, విసుగ్గా మొహం పెట్టి.

గొలుసు రాత అనగానే అతనికి చటుక్కున తండ్రి గుర్తు వచ్చాడు. తన తండ్రి రాసేది గొలుసురాతేను. అది తనకీ సరిగా అర్థమయ్యేది కాదు. అతను ఆత్రంగా చదివాడు ఆ ఉత్తరాన్ని.

"చిరంజీవి కుమారునకు,

ఎత్తండి వ్రాయునది. "అంతవరకూ నటించిన దంపతి మొహం క్షణంలో కోపంతో కందిపోయింది. ఇన్నాళ్టికి ఈ కొడుకు గుర్తు వచ్చాడన్న మాట. ఇప్పుడు సాయం కోరుకున్నాడు తను. 'నువ్వు నా కొడుకువి కాదు. నేను నీ తండ్రిని కాదు. నీ ఖర్మం వచ్చింది నేనుకో, పో!' ఆ రోజు తండ్రి ఉగ్రరూపంతో కటువుగా పలికినమాటలు ఇంకా అతని చెవుల్లో మారుమోగుతూనే ఉన్నాయి.

ఏ తండ్రి కన్న బిడ్డను అలా తూలనాడి తృణీకరించడేమో? కాని, తనతండ్రి మాత్రం తనని అలాగే తూలనాడి ఇంటి నుంచి బయటకు గెంటేశాడు.

తను చేసిన తప్పూ లేదు. 'ఇంత వయస్సు వచ్చి మీ రిలా చిత్తం వచ్చినట్లు తిరుగుతూ ఆస్తిని కరిగించడమే గాక, శరీరాన్ని కూడా పాడుచేసుకుంటున్నారు. వాళ్ళకి బుద్ధి చెప్పడం పోయి మీరే పదిమంది నోళ్ళల్లో పడటం ఏం న్యాయంగా ఉంది' అన్నాడు, అంతేగా! అదైనా ఎందుకన్నా డంటే ఊళ్ళో పెద్దలు నలుగురూ తనని పిలిచి— "మీ నాన్న ఆస్తినంతా సర్వనాశనం చేసి నీకు చిప్ప చేతికిచ్చేలా చేసేలా ఉన్నాడు. ఇప్పుడే కాస్త జాగ్రత్త పడు, నాయనా! మీ నాన్నను మందలించు, మేము చెప్పినా లెక్కచేయడం లేదు, మా మాటలను పెడచెవిని పెడుతున్నాడు. కొడుకువి, నీ మాటన్నా విని, దారిలోకి వస్తాడేమో మీ నాన్న" అని బోధించబట్టే, ప్రోత్సాహం ఇచ్చిగా ఆ మాట లన్నా అన్నాడు. అదైనా తండ్రి ఆస్తి పాడుచేస్తున్నాడనే భయంతో కాదు. ఆరోగ్యం చెడి తండ్రి మూలపడతాడేమో అనే ఆరాటంతో, ఆందోళనతో అన్నాడలా. కాని, తన మాటలు చెవిటివాని చెవిలో శంఖం ఊదినట్లే అయ్యింది. ఫలితంమాత్రం ఆ ఇంటి నుంచి తనని దూరం చేసింది, అంతే.

తను దూరమైనా బాధపడలేదుకాని, తన గురించి తల్లిని కూడా దూరం చేసుకున్నాడు. అసలు వాళ్ళిద్దరి మధ్యా ఉన్న అనురాగమే తక్కువ. రోజు కో స్త్రీ సాంగత్యాన్ని కోరే ఆయన దృష్టిలో భార్య ఓ దాసిని, జీతం బత్తెం లేని పనిమనిషి, కోరికలు వ్యక్తంచేయలేని కొయ్య బొమ్మ. ఏ ఆడదీ దొరక్కపోయిన రోజున తన భార్య గుర్తుకొస్తుంది. అంతే. అంతవరకే ఆయనకు భార్య అనబడే వ్యక్తి అవసరం. ఈ సంగతి తనకూ తెలుసు. తల్లి దురదృష్టానికి తాన్ని తలుచుకుని తను బాధపడేవాడు. 'ఇంత హీనంగా బ్రతుకుతూ ఇక్కడ పడి ఉండే కన్నా ఈ ఇంట్లోంచి వెళ్ళిపోయి నాలుగిళ్ళు ముష్టెత్తుకుని హాయిగా బ్రతకవచ్చునే' అని తను రోషంగా, అభిమానంగా అంటే, ఆ మాటకు సేలవంగా నవ్వేస్తూ— 'ఎందుకు బ్రతకలేం, బాబూ! కాని, ఫలానా ఆయన భార్య వీధిన పడింది అని నలుగురూ అంటూంటే విని భరించగలమా? అంతకన్న ఇలాగే బ్రతుకుతుంటే ఎప్పటికైనా మనకి మంచి రోజులు రాకపోతాయా? మీ నాన్న మనసు మారకపోతుందా? మీ నాన్న మనసు మారకపోయినా, నువ్వు బాగా చదువుకుని. పెద్ద ఆఫీసరువైతే అప్పుడు మీ నాన్న ఆదరించకపోయినా మనకు బాధ ఉండదు' అనేది, గంపెడాశతో. కాని, అమ్మ కోర్కెను తను తీర్చలేకపోయాడు. ఎలా తీర్చగలడు? తనని చదివించి, ప్రయోజకుడుగా చేయాల్సిన తండ్రి తన బాధ్యతను విస్మరించి, ఆస్తిని కరిగిస్తూ, అప్పులు పెంచుతూ జల్సాలో మునిగి తేలుతుంటే తనని ఆదుకుని ఆదరించేవా రెవరు?

తను నోరు తెరిచి ఏ బంధువులనైనా సహాయంఅర్థించబోతే-"నీకేం లోటురా? మీ బాబుకి బోలెడంత ఆస్తి ఉంది. ఆ ఆస్తిని బజారు ముండల పాలు చేయకపోతే ఉన్న ఒక్కగా నొక్క కొడుకును నిన్ను చదివించలేక పోతున్నాడా" అనేవారు. ఇక ఏ మొహం పెట్టుకుని అడుగుతాడు? అందుకే తన చదువు స్కూలు ఫైనలుతో ఆగిపోయింది.

అందరి తండ్రుల్లా తన తండ్రీ తనని ఆదరించి ఉంటే అమ్మ కోరుకున్నట్లు గొప్ప ఉద్యోగస్థుడే అయ్యేవాడు. ఇంటి నిండా నౌకర్లు, చేతినిండా డబ్బు, ఓహో ఎంత గొప్పగా బ్రతికేవాడో! ప్చ్, ఏం లాభం. తను ఆఫీసరు కాదు. కనీసం యు. డి. సి. గుమాస్తా అయినా కాదు. ఓ బట్టల కొట్లో గుమాస్తా. చాలీ చాలని జీవితాన్ని అనుభవిస్తున్న ఓ చిన్న గుమాస్తా, అంతేను.

కన్న బిడ్డలను పెంచడంకోసం స్వసుఖాలను వదులుకొని అష్టకష్టాలు పడి, వాళ్ళను ప్రయోజకులుగా తీర్చి దిద్దే తండ్రులున్న ఈ దేశంలో తన తండ్రి లాంటి స్వార్థపరులు, విషయాసక్తులు ఉండటం తన లాంటి కొడుకుల దురదృష్టమేను.

తండ్రి ఉత్తరం పట్టుకొని చదవకుండా దీర్ఘాలోచనలో పడిపోవడంచూసిన సీత—"అదేం, నాన్నా, ఉత్తరం చదవ్వేం" అంది.

"ఇదిగో చదువుతున్నా." అతను కంగారుని కప్పిపుచ్చుకుంటూ తిరిగి ఉత్తరాన్ని చదివాడు.

"తిండికి చాల ఇబ్బంది పడుతున్నాను. ఎంతో కొంత డబ్బు పంపిస్తే నా తిండి బాధ తీరుతుంది. తప్పకుండా పంపిస్తావని నమ్ముతున్నాను. ఆశతో ఎదురు చూసే నీ తండ్రి ..."

చదవడం పూర్తిచేసిన దంపతి విషాదంగా నవ్వుకున్నాడు. ఆస్తి ఉన్నది, ఒంట్లో శక్తి ఉన్నది అనే అహంకారంతో కన్నూ మిన్నూ కానకుండా తిరిగిన తండ్రి-



## తొలి రేయి


వివాహబంధం చిరకాలం గట్టిగా ఉండాలంటే తొలి రేయి. అనుభవానికి భార్యా భర్త లిరువురు కొత్త అయ్యుండాలి.

—రోజ్

మతం మానవతను ఎలా ఛిన్న పటలం చేస్తుందో, మతద్వేషం మనుషుల్ని ఎలా రంపపుకోత కోస్తుందో, పగ, జాతి జీవనంలో ఎంతటి భయంకర సన్నివేశాలను సృష్టించి శాంతి వాకిట రక్తతర్పణం చేయిస్తుందో చెప్పే తెలుగు వీరగాథ—పల్నాటివీరుల గాథ — పల్నాటి యుద్ధం.

తెలుగు జాతి చరిత్రలో ఈ వీరుల పగ సెగలా కమ్మింది. కోడిపందాలు పల్నాటియుద్ధానికి వంకేగాని, కారణం కాదు. శైవ, వైష్ణవ మతాల మధ్య వీరభావం వైరభావంగా రగిలి వీర శైవురాలు అయిన నాయకురాలి కుతంత్రాలతో, పదవుల స్వార్థంతో ఆనాడు పలనాడు యుద్ధం రాక్షసి కబంధ హస్తాలలో నలిగి పచ్చనివేల విప్లవరమై అనేకమంది శైవ, వైష్ణవ వీరుల బలిదానానికి కారణం అయింది.

కాలం జరిగిపోయి, చరిత్ర పుటలు దొర్లిపోతున్నా నాయకురాలి శక్తి యుక్తులు, బ్రహ్మనాయుని త్యాగనిరతి, బాలచంద్రుని వీరపరాక్రమాలు నాడు నాటినా ఇప్పటి బుర్రకథలుగా, బతుకుల గాథలుగా, వీధినాటకాలుగా ప్రచారం అయి తెలుగుజాతిని మేలుకొలుపుతూనే ఉన్నవి.



# పల్నాటియుద్ధం

ఈ వీరగాథను భీమవరం శ్రీ బాలాజీ నాట్యమండలివారు ఇటీవల మద్రాసులో 'కళాసాగర్' ఆధ్వర్యంలో ప్రదర్శించారు. రచన, దర్శకత్వం శ్రీ పి. వి. శ్రీధరం. సమర్పణ శ్రీ కాగిత సుబ్బారావు.

ఇందులో నలగామరాజుగా జంపన గోవిందరావు, నరసింగరాజుగా మంకర సుబ్బారావు, మలిదేవరాజుగా విమ్మల రఘురామయ్య, కొమ్మరాజుగా అలుమోలు రామారావు, అలరాజుగా ఆర్. కోటేశ్వరీ దేవి, బ్రహ్మనాయుడుగా ఇష్టంశెట్టి రామారావు, బాలచంద్రుడుగా కె. జనార్దన రావు, కన్నమదాసుగా అడ్డగర్ల సుబ్బా రావు, అనపోతుగా కె. లక్ష్మినారాయణ, కేశవాచార్యులు—కేతరాజులుగా ప్రగడ సుబ్బారావు, శంకరశాస్త్రిగా అల్లం సూర్యారావు, నాగమ్మ నాయకిగా కాగిత సుబ్బారావు నటించారు.

మొత్తం నాటకాన్ని రసవత్తరంగా ప్రదర్శించడానికి నాగమ్మ, బ్రహ్మనాయుడు, కన్నమదాసు పాత్రలు బాగా కృషి చేశాయి. అపూర్వ కళాసేవ చేస్తూ తెలుగు నాటకరంగాన్ని తీర్చి దిద్దడంలో నిమగ్నుడైన శ్రీ కాగిత సుబ్బారావు నాయకురాలుగా చూపిన మెలకువలు బాగున్నాయి. గాత్రం కాస్త లోటనిపించింది.

ఇటువంటి చారిత్రక గాథలను ప్రదర్శించడానికి మరింత శ్రద్ధా, కృషీ, పరిశీలనా అవసరమేమో!

—ఎల్లోరా

---

ఇప్పుడు తనను కొడుకుగా గుర్తించాడన్న మాట. కాని, ఈ అభిమానమే ఆ రోజుల్లో తనమీద చూపిస్తే తనెంత సంతోషించేవాడు.

తన తోటివాళ్ళు తమ తమ తండ్రుల వాత్సల్యానురాగాల్లో మునిగితేలుతుంటే, తండ్రి ఉండీ కూడ లేని వానిలా, తండ్రి ఆదరానురాగాలకు నోచుకోని అభాగ్యునిలా పెరిగాడు. తనని ఓ పురుగులా విదిలించిన తండ్రే ఇప్పుడు 'బాబూ' అని వాత్సల్యాన్ని కురిపిస్తున్నాడంటే అది తన మీద సహజంగా కలిగిన ప్రేమ కాదు. తిండికి గడవడం లేదు కాబట్టి తనని యాచిస్తున్నాడంతేను. చలపతికి మనసంతా అదోలా అయిపోయింది.

తండ్రి నుండి తనకేం సంక్రమించింది? బిడ్డగా వాత్సల్యానురాగాలు పొందలేకపోయాడు. కనీసం సెంటు భూమి కూడా తండ్రి పరంగా తనకు లభించలేదు. ఆస్తి, అంతస్తు గల ఇంట పుట్టినా, తను పేదవాడుగానే పెరిగాడు. పేదవాడుగానే మిగిలిపోయాడు. కోపంతో అతని ముఖం జేవురించింది.

"అలా ఉన్నారేం, ఒంట్లో బాగాలేదా? ఇంతకీ ఆ ఉత్తరం ఎక్కడి నుంచి వచ్చింది?" ఆత్రంగా అడిగింది వరలక్ష్మి—ఉత్తరాన్ని ఉండలా నలిపేస్తూ, కోపంగా పెదవి కొరుక్కుంటున్న భర్త వైపు చూస్తూ.

కోపంతో మొదట సమాధానం చెప్పలేదు చలపతి. ఆమె మరోసారి అడిగే సరికి గొణిగినట్టుగా చెప్పాడు: "మా నాన్న రాశాడు ఈ ఉత్తరాన్ని" అని.

"అహా అలాగా? ఏ మని రాశారు?"

"తనకి తిండికి చాల ఇబ్బందిగా ఉన్నదట ఏమైనా డబ్బు పంపించమని రాశాడు, ఇక్కడేదో డబ్బురాసి మూలుగుతున్నట్లు." కసిగా అన్నాడు, చలపతి.

"డబ్బురాసి ఉంటేనే పంపేది! లేకపోతే పంపించరా? ఉన్న దాంట్లోంచే కాస్త పంపించాలి, పాపం పెద్ద వయసులో ఆయన తిండికి ఎంత బాధపడుతున్నాడో? అయినా, ఈ వయసులో అక్కడ ఒంటరిగా బాధపడటం దేనికి? ఇక్కడకు రమ్మనమని వ్రాయండి. మనతో పాటే కలో, గంజో తాగిఉంటాడిక్కడే." స్త్రీ సహజమైన సానుభూతితో అంది వరలక్ష్మి.

"ఆయన అప్పజెప్పిన ధన రాసులు ఇక్కడ పడివున్నాయని పిలవనా?"

"ఆయన మీకు ఏ ఆస్తి అప్పజెప్పలేదనేగా కోపం? మీరు ఎంత కాదన్నా ఆయన మీకు తండ్రే కదా! తండ్రిని ఆదరించడం కొడుకుగా మీ కర్తవ్యం కాదా?" ఎదురు ప్రశ్న వేసింది వరలక్ష్మి.

"తండ్రిగా ఆయన కర్తవ్యాన్ని పాటించాడా, ఈ నాడు కొడుగా ఆయన్ని ఆదరించడానికి ..." ఏవగింపుగా మొహాడు చలపతి.

"ఎప్పుడో జరిగిపోయింది తలుచుకుని లాభం ఏమిటి? ఇప్పుడు ఆయన ఇబ్బందిలో ఉన్నాడు. ఆయన్ని ఆదరించాల్సిన బాధ్యత మన మీద ఉంది. 'అతని ఆస్తి అతని చిత్తం వచ్చినట్లు ఖర్చుపెట్టుకుంటాడు' అని ఆ రోజు ఆయన్ని వెనకేసు కొచ్చిన లోకులే—రేపు మిమ్మల్ని, 'తండ్రిని ఆదరించలేని కొడుకు, అటువంటి కొడుకు ఉన్నా ఉండినా ఒకటే' అని దుయ్యబట్టరూ? నా మాట విని ఆయన్ని రమ్మనమని వ్రాసినా సరే, లేదా వెళ్ళి తీసుకొచ్చినా సరేను. వృద్ధాప్యంలో అడుగు పెట్టిన మనిషి తన బిడ్డల అండన సేద తీర్చుకోవాలని ఉబలాటపడతాడు. రేపు మన వృద్ధాప్యంలో మనమూ మన బిడ్డల అండ కోరుకుంటాము! కాదంటారా?" అతనికి ఆలోచించడానికి వ్యవధి ఇస్తున్నట్లుగా వంట గదిలోకి వెళ్ళిపోయింది వరలక్ష్మి.

చలపతి ఆలోచనల్లో పడ్డాడు. భార్య అన్న మాటా నిజమేను. వృద్ధాప్యంలో అడుగు పెట్టిన మానవుడు తనవారి అండదండలను కోరుకుంటాడు. తనకేదో ఇవ్వలేదని బాధపడుతూ కూర్చుంటే పోయిన ఆస్తి తిరిగి రాదు కదా? అంతకన్న భార్య అన్నట్టుగా వృద్ధాప్యంలో అడుగు పెట్టిన తండ్రిని ఆదరించడమే మంచిదేమో. వయసు పొగరుతో మనిషి మానవత్వాన్ని కోల్పోయి రాక్షసుడుగా ప్రవర్తిస్తాడు. ఆ పొగరు తగ్గిపోగానే కాళ్ళబేరానికి దిగజారిపోవడం సహజం. ఇప్పుడు తన తండ్రీ ఆ స్థితిలోనే ఉన్నాడు. ఆ తండ్రికి తను కొడుకు అనుకోడానికే తన మనసు అంగీకరించడం లేదు. ఎదురు తిరుగుతున్నది కాని, తప్పదు. తండ్రికీ—కొడుక్కీ మధ్య ఉన్న అనుబంధం, భార్యకు—భర్తకు ఉన్న అనుబంధం, అన్నకు—తమ్మునికి మధ్యనున్న బంధం... ఇవి తెంచుకుందామన్నా తెగని బంధాలు. ఇవి వద్దు అనుకున్నా 'లేవు' అనుకున్నా ఎక్కడికీ పోవు. మనిషితో పుట్టి, మనిషి పోకతోనే అంతమయ్యే బంధాలివి. ఆ బంధంతోనే తండ్రిని ఆదరించాలనే నిర్ణయానికి వచ్చిన చలపతి, అప్పటికప్పుడే తండ్రికి ఉత్తరం రాశాడు—"నేను ఉండగా మీకు తిండికి ఏ ఇబ్బందీ ఉండదు. వెంటనే బయలుదేరి రావలెను" అంటూ. ★